

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

సునీల్‌కుమార్‌కు

**నో పోస్టింగ్**

ముగ్గురు ఐపీఎస్ అధికారుల బదిలీ

8


సీఎం నివాసానికి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు

11

## శపథం నెరవేర్చుకుని..
## గౌరవసభకు చంద్రబాబు!



సార్వత్రిక సమరంలో కౌరవమూకల సమూల ప్రక్షాళన
ఎన్నికలలో జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిన చంద్రబాబు
ఘోర పరాజయంతో వైసీపీకి దారుణ పరాభవం
నాయకుడంటే చంద్రబాబేనంటూ ప్రజల జేజేలు
చారిత్రక ఘట్టాన్ని నమోదు చేయనున్న అసెంబ్లీ
నేటినుంచి రెండురోజులపాటు శాసనసభా సమావేశాలు



చంద్రబాబు మాట నెగ్గించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో కౌరవ మూకలను తరిమికొట్టి.. ప్రభుత్వాధినేతగా నేడు గౌరవసభలోకి అడుగు పెడుతున్నారు. ఈ చారిత్రక ఘట్టం నేపథ్యాన్ని పరికిస్తే.. అసెంబ్లీ సాక్షిగా వైసీపీ ఎమ్మెల్యేలు విపక్షనేత చంద్రబాబు అర్ధాంగిపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. అజాతశత్రువు చంద్రబాబుపై అభాండాలు వేసి మానసికంగా హింసించారు. జరుగుతున్న దారుణాన్ని ఆపాల్సిన పాలక సైకో.. కనీస సభా మర్యాద విస్మరించి ముసిముసి నవ్వులతో గేలి చేశాడు. అవమానాన్ని తట్టుకోలేక చంద్రబాబు భోరున విలపించిన ఉదంతం రాష్ట్ర ప్రజలు మర్చిపోలేరు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కౌరవసభగా మార్చిన వైసీపీకి.. కట్టెలు తెంచుకున్న బాబు శోకమే శపథమైంది. ప్రజాక్షేత్రంలో తేల్చుకున్నాకే తిరిగొస్తానని ప్రకటించి సభనుంచి బయటికొచ్చిన బాబు.. అన్నట్టుగానే అప్రతిహత విజయంతో అసెంబ్లీని గౌరవసభగా మార్చారు. ఏ కౌరవ సభలో తనను బాధించారో.. అదే సభకు ప్రభుత్వాధినేత హోదాలో సగౌరవంగా అడుగు పెడుతున్నారు చంద్రబాబు. అసెంబ్లీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆ చారిత్రక ఘట్టం ఆవిష్కృతమయ్యేది నేడే.

- పూర్తి కథనం 3లో..

# అమరావతిపై త్వరలో శ్వేతపత్రం



- దశల వారీగా ప్రణాళికాయుతంగా నిర్మాణం
- ప్రజల సూచనలూ స్వీకరిస్తాం
- అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు
- ప్రజా రాజధానిని విధ్వంసం చేసిన జగన్‌రెడ్డి
- వైసీపీకి ఓటేసిన ప్రజలు పునరాలోచించుకోవాలి
- అమరావతి పర్యటన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2

### శంకుస్థాపన చోటు వద్ద ప్రణమిల్లి...
## అమరావతి పర్యటనలో చంద్రబాబు భావోద్వేగం



- ప్రజా రాజధానిని పరిశీలించిన ముఖ్యమంత్రి
- అడుగడునా కనిపించిన జగన్‌రెడ్డి విధ్వంసం
- నాలుగు గంటల పాటు సాగిన పర్యటన

- వివరాలు 4 లో..

### పొలిటికల్ పెన్‌కౌంటర్



రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి, ప్రతీ గడపకు నేను చేసిన మంచి తెలుసు. జగన్ అబద్ధాలు చెప్పడు, మోసం చేయడని కూడా తెలుసు. జగన్ పాలనను జనం మరిచిపోరు. ఇదే ప్రజలు 2029 నాటికి రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ వైఎస్సార్సీపీని అధికారంలోకి తెచ్చుకుంటారు.
-వైఎస్ జగన్ మోహన్ రెడ్డి

వచ్చివచ్చి అబద్ధాలు
చెప్పనంటు చెబుతావు!
వరమవచ్చి మోసాలను
చెయ్యనంటు చేస్తావు!!

కథలు కథలు చెప్తున్నరు
ప్రతి గుంపులో ఒక్కరైన..!
నువ్వుపంచిన దౌర్భాగ్యం
కనిపించును ప్రతిగడపన!!

చెప్పుకోను విలువలేక
ఓడినావు.. ఈ తడవున!
గెలిచేందుకు ఛాన్స్‌లేదు
జలగపార్టీ భవిష్యత్తున..!!

ఓడినాక నేతలతో
సొల్లెందుకు జలగన్నా...!
ఆ మెప్పులు.. నీ గొప్పలు
జనంవద్ద ఉడకవన్న!!

-మహాదేవ

### సవాళ్లను అధిగమించి పోలవరం పూర్తి చేస్తాం: నిమ్మల

- జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణ
- కాలువపల్లో పూడికతీత ఫైలుపై తొలి సంతకం

9

### ప్రొటెం స్పీకర్‌గా బుచ్చయ్యచౌదరి ప్రమాణ స్వీకారం

2

### ఎంతటి మోసగాళ్లు ఈ ప్రజలు?
## తీరుమారని జగన్ రోదన

- తన ఓటమికి ప్రజలను దోషులుగా నిలబెడుతున్న జగన్ రెడ్డి
- ఆత్మ పరిశీలనకు బదులు పరనిందకు పాల్పడుతున్న మాజీ సీఎం
- చెప్పినవన్నీ చేశానంటూ అబద్ధాల కొనసాగింపు
- పేదలకు తాయిలాలిస్తే బానిసలుగా ఉండాలంటూ వితండవాదన
- బటన్ నొక్కాను కదా.. ఇంకా అభివృద్ధి ఎందుకన్న ధోరణి

- వివరాలు 6 లో..

### గ్రామీణ ప్రాంతాల చిన్నారులకు..
### శాస్త్ర, సాంకేతిక రంగాలపై
## ఆసక్తి పెంచుదాం



సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖపై సమీక్షలో పవన్ కల్యాణ్ సూచన

8

### కార్యసాధకుడు లోకేష్‌కు, విధ్వంసకుడు జగన్‌కు వ్యత్యాసమిదే!

బాధ్యతలు చేపట్టకముందే విద్యాశాఖ ప్రక్షాళనకు లోకేష్ రూట్ మ్యాప్

5

### నా సర్వస్వం నువ్వే..

భువనమ్మకు చంద్రబాబు జన్మదిన శుభాకాంక్షలు

అమ్మ ప్రేమే నాకు పెద్ద బలం: నారా లోకేష్



టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా భువనమ్మ జన్మదిన వేడుకలు

- వివరాలు 5 లో..

# అమరావతిపై త్వరలో శ్వేతపత్రం

- దశల వారీగా ప్రణాళికాయుతంగా నిర్మాణం
- ప్రజల సూచనలూ స్వీకరిస్తాం
- అమరావతి, పోలవరం సంపద సృష్టి కేంద్రాలు
- ప్రజా రాజధానిని విధ్వంసం చేసిన జగన్‌రెడ్డి
- వైసీపీకి ఓటేసిన ప్రజలు పునరాలోచించుకోవాలి
- అమరావతి పర్యటన అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



అమరావతి, చైతన్యరథం: ఆంధ్ర ప్రజల కలల రాజధాని అమరావతిని జగన్‌రెడ్డి అతలాకుతలం చేశారని, ఆయన పాలనలో ప్రజా రాజధానికి ఎంత నష్టం జరిగింది, భవిష్యత్తులో ఎలాంటి చర్యలు తీసుకోవాల్సిఉంది, అమరావతి నిర్మాణాన్ని ఎలా ముందుకు తీసు కెళ్లాలనే దానిపై త్వరలోనే శ్వేత పత్రం విడుదల చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. జగన్‌రెడ్డి మూర్ఖత్వపు పాలనలో రాష్ట్ర ఖజానా ఒట్టిపోయిందని, విపరీతంగా అప్పులు పెరిగి పోయాయని, ఈ పరిస్థితుల్లో అమరావతి నిర్మాణాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై కసరత్తు చేస్తున్నామని, దీనికి ప్రజల నుండి కూడా సూచనలు తీసుకుంటామని చెప్పారు. దశల వారీగా ప్రణాళికాయుతంగా అమరావతి నిర్మాణాన్ని చేపడతామని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అయిన అమరావతిని జగన్‌రెడ్డి పాడు పెట్టారని, ఐదేళ్ల పాటు ఒక్క ఇటుక రాయి కూడా వెయ్యకపోగా ఇంకా విధ్వంసం చేశాదని అన్నారు. ఇలాంటి వ్యక్తి రాజకీయాల్లో ఉండడానికి అర్హుడా అని ప్రజలందరూ చర్చించాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో జగన్‌రెడ్డికి 11 సీట్లు మాత్రమే వచ్చాయని, కొన్ని ఓట్లు కూడా వచ్చాయని, అయితే ఇలాంటి వ్యక్తికి ఓటు వేయడం అవసరమా అని వైసీపీకి ఓటు వేసిన ప్రజలు పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారి గురువారం చంద్రబాబు అమరావతిలో పర్యటించారు. అమరావతి నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

### ఏపీ అంటే అమరావతి, పోలవరం

'రాజధాని కోసం భూములిచ్చిన రైతులు చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. "అనేక సవాళ్లను, కేసులను అధిగమించి 1,631 రోజులు ఆందోళనలు చేశారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రభుత్వం మారడంతో అభివృద్ధి జరుగుతుందన్న నమ్మకంతో రైతులు ఆందోళనలు విరమించారు. రాజధాని కోసం రైతులు చేసిన పోరాటం... భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుంది. ఏపీ అనే పదంలో ఏ అంటే అమరావతి... పీ అంటే పోలవరం.అమరావతి ప్రజారాజధాని... తెలుగువారికి చిరునామాగా ఉంటుంది. 5కోట్ల మంది ప్రజలకు దశ, దిశను నిర్దేశిస్తుంది. ఉపాధికోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా గర్వంగా పనులు చేసుకోవచ్చు. కానీ రాజధానిని జగన్ అతలాకుతలం చేశారు. దక్షిణ భారత దేశంలో ఎక్కువనీళ్లు ఉండే నది గోదావరి. పోలవరం నిర్మాణం జరిగి నదులు అనుసంధానం చేస్తే ప్రతి ఎకరాకు నీళ్లివ్వచ్చు. విభజన అనంతరం రాజధాని కట్టుకోవడానికి ఆర్థిక తోడ్పాటు, పోలవరం పూర్తి చేసుకునేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. పోలవరాన్ని జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి,అమరావతి రాజధానికి ఆర్థిక సాయం చేసేందుకు కేంద్రం ముందుకు వచ్చింది."అని సీఎం చంద్రబాబు అన్నారు. "పోలవరం, అమరావతి ప్రాజెక్టులు వ్యక్తిగత అంశానికి సంబంధించినది కాదు...వ్యక్తికి, పర్గానికి, ప్రాంతానికి పరిమితమైనవి కావు. వాటి ద్వారా సంపద సృష్టి జరిగి ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది... అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు పెరుగుతాయి. ప్రజల్ని సాధికారిత వైపు నిలబెట్టవచ్చు. పోలవరం పూర్తి చేసి, నదుల అనుసంధానం పూర్తైతే రాయలసీమ రతనాల సీమ అవుతుంది. గత ప్రభుత్వం పోలవరంను గోదావరిలో కలిపింది. పోలవరానికి శాపంగా మారిన వ్యక్తి వల్ల, మూర్ఖత్వం వల్ల ఖర్చు కూడా రెట్టింపు అయ్యింది." అని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

### రాజధాని విధ్వంసంపై ప్రజలకు వివరిస్తాం...

"ఐదేళ్లు పట్టించుకోకపోవడంతో బిల్డింగులన్నీ బూజు పట్టాయి. కొన్నింటిని పగలగొట్టారు. రాజధానికి వ్యతిరేకంగా ఏమేం చేయాలో అన్నింటినీ చేశారు. కాపాడుకోవాలనుకున్న రైతులపైనా పోలీసులు ఏకపక్షంగా కేసులు పెట్టారు. నిర్మాణాల కోసం కాంట్రాక్టర్లు తెచ్చిపెట్టిన మెటీరియల్ దోచుకెళ్లారు. రాజధానిలో గత ప్రభుత్వం ఎంతటి నష్టం కలిగించిందో ప్రజలకు వివరిస్తాం. బ్రహ్మాండంగా ఉండాల్సిన రాజధానిలో..ఇప్పుడు తుమ్మచెట్లు, పిచ్చిమొక్కలతో కమ్మేసుకుంది. ఇవన్నీ బాగుచేస్తాం." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### అమరావతిపైన విషం చిమ్మారు

'తెలుగుజాతి గర్వంగా, గౌరవంగా తలెత్తుకు తిరిగే రాజధాని అమరావతి. విశాఖను ఆర్థిక రాజధానిగా, కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలనుకున్నాం. కేంద్రం 12 విద్యా సంస్థలను ఇచ్చింది. కర్నూలులో ఉర్దూ యూనివర్సిటీ, అనంతపురంలో సెంట్రల్ యూనివర్సిటీ, మంగళగిరిలో ఎయిమ్స్, విశాఖలో ఐఐఎం, తాడేపల్లిలో ఎన్ఐటీ, ఒంగోలులో ఐఐటీ, విజయనగరంలో గిరిజన యూనివర్సిటీని... ఇలా ప్రాంతాల వారీగా నెలకొల్పాం. కానీ గత ప్రభుత్వం ఏదీ జగనివ్వలేదు.. ముందుకు సాగనివ్వలేదు. రాజధానిపై ఇష్టారీతిన బురదజల్లారు. నిత్యం విష ప్రచారం చేశారు... బ్రాండ్ దెబ్బతీయడానికి ప్రయత్నించారు. ఇన్ సైడర్ ట్రేడింగ్ అన్నారు... స్విస్ ఛాలెంజ్‌లో మోసం అన్నారు. సింగపూర్ కన్సార్టియం పైనా విషం చిమ్మి తరిమేశారు. రాష్ట్రానికి మధ్యలో ఉండేలా ఎక్కడైనా రాజధాని పెట్టండని శివరామకృష్ణ కమిటీ నివేదికలో చెప్పింది. దానికి అనుగుణంగానే 12 పార్లమెంట్ స్థానాలు ఒకవైపు... మరో 12 పార్లమెంట్ స్థానాలు ఇంకోవైపు ఉండేలా చూసి... గుంటూరు సెంట్రల్‌గా అమరావతిని రాజధానిగా గుర్తించాం." అని సీఎం చంద్రబాబు వివరించారు.

### మూడు రాజధానులంటూ మూడు ముక్కలాట

'మూడు రాజధానుల అని మూడు ముక్కలాట ఆడారు. పదేళ్ల తర్వాత రాజధాని ఏది అంటే చెప్పుకోలేని దుస్థితికి తీసుకొచ్చారు. రాజధాని నిర్మాణానికి డబ్బులు ఎక్కడివి అని మాట్లాడారు. రైతులు ఇచ్చిన భూములే కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకుని 55 వేల ఎకరాలను సేకరించాం. 29వేల మంది రైతుల్లో ఒక్కరు కూడా కోర్టుకు వెళ్లకుండా ముందుకు వచ్చి స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. ఒక ప్రాజెక్టు కట్టాలంటే భూమి ఇవ్వడానికి ఇష్టపడని ఈ రోజుల్లో రాజధాని కోసం ముందుకు వచ్చి రైతుల భూములు ఇచ్చారు. రైతులు ఇచ్చిన భూములు, ప్రభుత్వ భూముల్లో రోడ్లు, బిల్డింగులు, ఇతర నిర్మాణాలు పోను మిగిలిన భూములు అమ్మితే రాజధానిని నిర్మించుకోవచ్చు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్టు అని నేను మొదటి నుండి చెప్తూనే ఉన్నా. ఇక్కడ వచ్చే ఆదాయమే రాజధాని నిర్మాణానికి సరిపోతుంది. రాష్ట్రంలో అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు కూడా రాజధాని నుండి సంపద తోనే అమలు చేయవచ్చు... కానీ గత పాలకులు నిర్వీర్యం చేశారు.

### పవిత్ర మట్టి, నీళ్ల మహిమే రాజధానిని కాపాడింది

"ఎవరైనా సీఎం అయితే మంచి కార్యక్రమంతో ప్రజలను మెప్పిస్తారు. కానీ ప్రజావేదిక కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. రాజధానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకుస్థాపన చేశారు. 16వేల గ్రామాలు, దేశవ్యాప్తంగా పవిత్రమైన ప్రాంతాల నుండి మట్టి, నీళ్లు తెచ్చి అందరు దేవుళ్ల ఆశీర్వాదాలతో శంకుస్థాపన చేశాం. ప్రధాని నరేంద్రమోదీ కూడా పార్లమెంట్ మట్టి, యమునా నది నుండి నీళ్లు తెచ్చి నాడు మనకు సంఘీభావం తెలిపారు. ఆ మహిమే నేడు రాజధానిని కాపాడింది. తాత్కాలికంగా కొంత మంది అతాలకుతలం చేయాలనుకున్నా ఈమహత్యం వల్ల మళ్లీ నిలబెట్టుకోగలిగాం" అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

### అందరి సహకారం, భాగాస్వామ్యంతో రాజధాని నిర్మాణం

"వైసీపీకి ఓట్లు వేసిన వారు కూడా ఎలాంటి వారికి ఓటు వేశారో ఆలోచించుకోండి. ఇలాంటి వ్యక్తులు రాజకీయాల్లో ఉంటే భవిష్యత్ ఎలా ఉంటుందో ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రభుత్వ విధానాలతోనే ప్రజల జీవితాలు మారుతాయి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి చేస్తాం. దీర్ఘకాలంలో ప్రజల జీవితాలకు వెలుగునిచ్చే బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఓటేయడానికి క్యూలో అర్ధరాత్రి వరకు ఓటర్లు నిలబడ్డారు.ఇతర ప్రాంతాల్లో చిన్న పనులు చేసుకునేవారు కూడా సొంత ఖర్చులు పెట్టుకుని వచ్చి ఓటు వేసి వెళ్లిపోయారు. ఐదేళ్ల విధ్వంసాన్ని భరించలేకనే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఓట్లు వేశారు. ఎటువంటి అరమరికలు లేకుండా ప్రతి పనిని ప్రజల ముందు ఉంచుతాం. తప్పుడు పనులు చేసిన వారిని క్షమించం. రౌడీయిజాన్ని అణచివేస్తాం. రాజధానిలో జరిగిన నిర్మాణాలను ఉన్మాదిబారి నుండి దేవుడే కాపాడారు.రుషికొండను చదును చేసి రూ.500 కోట్లు ఖర్చు పెట్టి ప్యాలెస్ కట్టారు. పర్యావరణానికి విరుద్ధంగా ప్రవర్తించారు.జగన్ లాంటి వ్యక్తులకు రాజకీయాల్లో అర్హత ఉందా అనేది ప్రజల్లో చర్చ జరగాలి. అప్పులు ఎంత చేశారో తెలీదు.. అడ్డదిడ్డంగా సంతకాలు పెట్టిన అధికారులు ఎక్కడున్నారో తెలీదు. ఇవన్నీ సరిదిద్దాలి. రాష్ట్రానికి పూర్వవైభం తీసుకొస్తాం.. పునర్నిర్మిస్తాం. రాజధాని భూములను కూడా తాకట్టు పెట్టారేమో చూడాలి. లాలూచీ పడే అధికారులు ప్రవర్తన మార్చుకోవాలి.అందరి సహకారం, భాగస్వామ్యంతో రాజధాని నిర్మాణం జరుగుతుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

## ప్రొటెం స్పీకర్‌గా బుచ్చయ్యచౌదరి ప్రమాణ స్వీకారం



అమరావతి: కూటమి ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో ఏపీ ప్రొటెం స్పీకర్‌గా గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గురువారం బుచ్చయ్యచౌదరితో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, అనగాని సత్యప్రసాద్, పయ్యావుల కేశవ్, ఎస్. సవిత, నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవి, ఎమ్మెల్యేలు, ఏలూరి సాంబశివరావు, ఎం.ఎస్ రాజు, సుందరపు విజయ్ కుమార్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




రాజమహేంద్రవరం రూరల్ నియోజకవర్గం నుంచి బుచ్చయ్య చౌదరి ఎన్నికైన విషయం తెలిసిందే. తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లో కొనసాగుతున్న ఆయన ఏడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. సీనియర్ ఎమ్మెల్యే కావడంతో ఆయనే ప్రొటెం స్పీకర్‌గా ఎంపికయ్యారు.



## శపథం నెరవేర్చుకుని

# గౌరవసభలోకి చంద్రబాబు!

- సార్వత్రిక సమరంలో కౌరవమూకల సమూల ప్రక్షాళన
- ఎన్నికలలో జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చిన చంద్రబాబు
- ఘోర పరాజయంతో వైసీపీకి దారుణ పరాభవం
- నాయకుడంటే చంద్రబాబేనంటూ ప్రజల జేజేలు
- చారిత్రక ఘట్టాన్ని నమోదు చేయనున్న అసెంబ్లీ
- నేటినుంచి రెండురోజులపాటు శాసనసభా సమావేశాలు

అమరావతి (చైతన్యరథం): చంద్రబాబు మాట నెగ్గించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సమరంలో కౌరవ మూకలను తరిమికొట్టారు. అన్నమాట ప్రకారం అసెంబ్లీని గౌరవసభగా మార్చి.. ప్రభుత్వాధినేతగా నేడు అడుగుపెడుతున్నారు. ఇదొక చారిత్రక ఘట్టం. దీని నేపథ్యాన్ని ఒకసారి గుర్తు చేసుకుంటే.. నవంబర్ 19, 2021 అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయం. ఆ రోజు సభలో చోటు చేసుకున్న ఉదంతం రాష్ట్రవ్యాప్తంగా పెను సంచలనమైంది. అధికార మదంతో వైసీపీ ఎమ్మెల్యేలు విపక్షనేత చంద్రబాబు భార్యపై వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. రాజకీయాలతో ఏమాత్రం సంబంధంలేని భువనమ్మపై అనుచిత వ్యాఖ్యలకు తెగబడి సభా మర్యాదను మంట గలిగారు. అజాత శత్రువైన చంద్రబాబుపై అభాండాలు వేసి మానసికంగా హింసించారు. కనీస రాజకీయ మర్యాద తెలియని ప్రభుత్వాధినేత జగన్ ప్రేరేపణతో.. వైసీపీ ఎమ్మెల్యేల మంద దారుణ దాష్టీకానికి పాల్పడింది. చంద్రబాబు తన ఆవేదన చెప్పుకోవడానికి అవకాశమివ్వకుండా సభాపతి తమ్మినేని మైకును కట్ చేశారు. జరుగుతున్న దారుణాన్ని ఆపాల్సిన పాలకుడు.. ముసిముసి నవ్వులతో సైకో ఆనందాన్ని అనుభవించాడు. నిజానికి రాష్ట్ర రాజకీయాల్లో అదొక చీకటి రోజు. చంద్రబాబును పరిహసించి, మనస్తాపానికి గురిచేసిన దౌర్భాగ్య ఘట్టాన్ని రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ మరువరు. అసెంబ్లీని అప్రదిష్టపాల్జేసిన వైసీపీ వెకిలి ప్రవర్తన -సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన చంద్రబాబు గుండెను పిండేసింది. దారుణ అవమానాన్ని తట్టుకోలేక చంద్రబాబు భోరున విలపించారు. రాజకీయాలను రాజకీయాలకే పరిమితం చేయాలితప్ప, వ్యక్తిగత ద్వేషాలకు తావివ్వకూడదని పదేపదే చెప్పే చంద్రబాబుకే అలాంటి పరిస్థితి ఎదురవ్వడంపై తెదేపా భగ్గుమంది. అంతటి విపత్కర పరిస్థితుల్లోనూ చంద్రబాబు సంయమనం తప్పలేదు. ప్రజాస్వామ్య దేవాలయమైన అసెంబ్లీని కౌరవసభగా మార్చిన వైసీపీకి.. కట్టెలు తెంచుకున్న శోకం నుంచే హెచ్చరిక చేశారు. ప్రజాక్షేత్రంలో తేల్చుకున్నాకే తిరిగి వస్తానని ప్రకటించి సభనుంచి బయటికొచ్చేశారు. అన్నట్టుగానే అప్రతిహత విజయంతో అసెంబ్లీని గౌరవసభగా మార్చారు చంద్రబాబు. ఏ కౌరవ సభలో ఏ ప్రభుత్వాధినేత ఎదుట అవమానానికి గురయ్యారో దాన్నే గౌరవ సభగా మార్చి.. ప్రభుత్వాధినేత స్థానంలోకి సగౌరవంగా అడుగు పెడుతున్నారు. అసెంబ్లీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ఆ చారిత్రక ఘట్టానికి ముహూర్తం నేడే. కొత్త ప్రభుత్వం ఏర్పాటు తరువాత జరుగుతోన్న తొలి అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం నుంచి ప్రారంభమవుతున్నాయి. రెండు రోజులు సమావేశాలు జరగనున్న నేపథ్యంలో.. ముఖ్యమంత్రి అధికారిక హోదాలో అసెంబ్లీకి చంద్రబాబు ఈరోజు హాజరవుతారు. అనుకున్నది సాధించడం నాయకుడిగా చంద్రబాబు ప్రతిష్టను ఇనుమడింప చేస్తోంది. ప్రజాబలంతో కౌరవ మూకను తరిమికొట్టి.. ప్రజాస్వామ్య దేవాలయాన్ని గౌరవసభగా మార్చడం చారిత్రక ఘట్టమవుతుంది.

### ఐదేళ్లు శోకించిన అసెంబ్లీ..

దేవుడిముందు ప్రజలు ప్రణమిల్లుతారు. తమ సంక్షేమానికి దేవుడు అండగా ఉంటాడన్న నమ్మకమది. చట్టసభలూ ప్రజాహితాన్నే కాంక్షిస్తాయి కనుక అవి దేవాలయాలతో సమానం. 2014లో ప్రధానిగా నరేంద్రమోదీ తొలిసారి పార్లమెంటులోకి అడుగుపెడుతూ.. ప్రధాన ద్వారంవద్ద శిరస్సును నేలకు ఆనించి ప్రణమిల్లింది అందుకే. అంతటి ఉన్నతి కలిగిన చట్టసభల ప్రతిష్టను దిగజార్చిన దౌర్భాగ్య రాజకీయ పార్టీ వైసీపీ. 2019-24 కాలంలో జగన్మోహన్‌రెడ్డి అరాచక రాజకీయానికి అసెంబ్లీ తన ఔన్నత్యాన్ని పూర్తిగా కోల్పోయి శోషిస్తూనే ఉంది. ప్రత్యర్థులను చెరబట్టే కౌరవసభగా తన ప్రతిష్టను దిగజార్చడాన్ని జీర్ణించుకోలేకపోయింది. చట్టసభలు పాటించాల్సిన సంప్రదాయాలు, అనుసరించాల్సిన నియమ నిబంధనలకు వైసీపీ పూర్తిగా తిలోదకాలిచ్చి.. అప్రజాస్వామికంగా ఏకపక్షంగా సాగింది. ప్రజా సమస్యలపైన, ప్రజా శ్రేయస్సుకు అవసరమైన చట్ట రూపకల్పనలపైన ఎటువంటి చర్చలకు ఆస్కారమివ్వలేదు. ప్రతిపక్షాలను రెచ్చగొట్టటం, వారిని అవమానాలకు, అవహేళనలకు గురిచేయటం నిత్యకృత్యమైంది. అర్థవంతమైన చర్చలు చేపట్టాల్సిన శాసనసభ మున్నెన్నడూలేని విధంగా బూతు పురాణాలకు వేదికైంది.

### సభలోనూ.. సైకో ప్రవర్తనే

మందిబలంతో కూడిన అధికారపక్ష మంత్రులు, సభ్యులు దారితప్పి సభా గౌరవాన్ని దిగజారుస్తుంటే.. వారిని మందలించి సభా గౌరవాన్ని కాపాడాల్సిన ప్రభుత్వాధినేత ముసిముసి నవ్వుల్తో సైకో ఆనందాన్ని ప్రదర్శించటాన్ని రాష్ట్ర ప్రజలే జీర్ణించుకోలేకపోయారు. వ్యక్తిత్వ హననాలు, పైత్యపు దూషణలతో శాసనసభ పరువు బజారుకెక్కింది. ప్రభుత్వానికి ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తినపుడల్లా జగన్‌రెడ్డి, అనుచర మంత్రులు దుష్ట రాజకీయాన్నే అనుసరించారు. విపక్షనేత చంద్రబాబు, ఇతర సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేసి.. సభా నిర్వహణకు భంగం కలిగించే పరిస్థితిని ఉద్దేశపూర్వకంగా కల్పించి.. విపక్షం సస్పెన్షన్ లేదా వాకౌట్‌కు దారితీసే పరిస్థితులే కల్పించారు. సైద్ధాంతిక చర్చతో ప్రభుత్వ ప్రతిష్టను నిలుపుకున్న ఉదంతం ఐదేళ్ల అసెంబ్లీ నిర్వహణలో ఒక్కటీ లేదంటే అతిశయోక్తి కాదు. సభా నియమాల ప్రకారం ప్రజా సమస్యలపై చర్చించేందుకు వాయిదా తీర్మానాల వీలు కల్పించినా.. ఏనాడూ ఆవిధంగా వైసీపీ పక్షం చర్చలు చేపట్టలేదు. గందరగోళం సృష్టించి.. ప్రతిపక్షం సభలో లేకుండా చేసి.. ఎటువంటి చర్చాలేకుండా బిల్లులకు సభామోదం పొందటం అనవాయితీగా నడిచింది.

### నీతిమాలిన సభాపతి..

పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా సభాపతి వ్యవహరించటం సంప్రదాయం. దీనికి భిన్నమైన ధోరణితో సభా సంప్రదాయాన్ని, గౌరవాన్ని మంటగలిపిన ఘనకీర్తి గత శాసనసభాపతి తమ్మినేని సీతారాంకే దక్కుతుంది. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి బంటునని చెప్పుకోవటానికి ఆరాటపడటమే కాదు.. ఆమేరకు బహిరంగంగా వ్యాఖ్యానించి సభాపతి స్థానానికే మచ్చ తెచ్చిన పాపాన్నీ మూటగట్టుకున్నారు. మున్నెన్నడూ జరగని విధంగా నాటి అధికార వైసీపీ సమావేశాలకూ హాజరై తన పక్షపాత ధోరణిని నగ్నంగా ప్రదర్శించిన చరిత్ర తమ్మినేనిదే. నాటి ముఖ్యమంత్రి, మంత్రుల సైగలమేరకు ప్రతిపక్షనేత చంద్రబాబు, ఇతర సభ్యులకు మాట్లాడే అవకాశమివ్వలేదు. విపక్షం మాట్లాడుతుంటే మధ్యలో మైక్ కట్‌చేసి ప్రసంగాలకు అడ్డుపడుతూ స్పీకర్ పదవికే మచ్చతెచ్చారు.

మంత్రివర్గ విస్తరణలో నాటి సీఎం తనకు చోటు కల్పిస్తారన్న ఆశతో దిగజారి ప్రవర్తించి ప్రజల్లో నవ్వుల పాలైన సభాపతీ తమ్మినేని సీతారామే. సాక్ష్యాత్తు సభాపతి వ్యవహారమే ఇంత నీచంగావుంటే శాసనసభకు ప్రజల్లో గౌరవం ఎక్కడ్నుంచి వస్తుంది. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు, సభలో తెదేపా పక్ష ఉప నాయకుడు అచ్చెన్నాయుడులపై పలుమార్లు వైసీపీ సభ్యులు అనుచిత, వ్యక్తిగత వ్యాఖ్యలతో తూలనాడినా అడ్డుకునే ప్రయత్నం ఏనాడూ చేయలేదు స్పీకర్ సీతారాం. చీటికి మాటికి అధికార పార్టీ వైసీపీ సంజ్ఞలతో ప్రతిపక్ష సభ్యులను సస్పెండ్ చేయటానికి అమిత ఉత్సాహం చూపడం ఆయనకే చెల్లింది.

### అన్న ఎన్టీఆర్ బాటలోనే...

పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ ఆశయ సాధనకు అహరహం శ్రమిచే చంద్రబాబు.. ఆయన పట్టుదలనే పుణికిపుచ్చుకుని మాట నెగ్గించుకున్నారని అప్పటి తరం ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు.

రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలిస్తోన్న సమయంలో.. విపక్ష నేతగా ఎన్టీఆర్ ఉన్నారు. క్రమశిక్షణకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే ఎన్టీఆర్ మనసుకు కష్టం కలిగేలా అసెంబ్లీలో పాలక కాంగ్రెస్ పక్షం ప్రవర్తించడంతో భీషణ ప్రతిజ్ఞ చేసి ఎన్టీఆర్ సభనుంచి బయటకు వచ్చేశారు.

ప్రజాక్షేత్రంలోనే తన పంతం నెరవేర్చుకుని గౌరవ ప్రదమైన విజయంతో ముఖ్యమంత్రి హోదాలోనే ఎన్టీఆర్ అసెంబ్లీలోకి అడుగుపెట్టారు. ఇప్పుడు చంద్రబాబు సైతం తన శపథాన్ని నెగ్గించుకుని అసెంబ్లీకి వెళ్తుండటంతో.. అప్పటి విషయాన్ని ప్రజలు గుర్తు చేసుకుని చర్చించుకుంటున్నారు.

### బాబు శపథాన్ని ప్రజలు గౌరవించారు..

చంద్రబాబు సతీమణిపై వైసీపీ నాయకులు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా, అచ్చెన్నాయుడు బరువుపై అనుచిత వ్యాఖ్యలు చేసినా జగన్‌రెడ్డి, తమ్మినేని తమ బాధ్యతను విస్మరించి సభాస్థాయిని దిగజార్చారు. ఈవిధంగా రాష్ట్ర శాసనసభ అనుచితంగా, అధర్మంగా నడిచినందునే నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు.. శాసనసభ కౌరవసభగా మారిందని.. ప్రజాక్షేత్రంలో విజయం సాధించి అసెంబ్లీని గౌరవ సభగా మార్చిన తరువాతే అడుగు పెడతానని శపథం చేశారు. చంద్రబాబు శపథనికి దేవాలయంలాంటి శాసనసభే సాక్షి. 2019లో జగన్‌కు ప్రజలెంత బలాన్నిచ్చారో.. బాబు శపథాన్ని గెలిపించేందుకు అదే ప్రజలు అదే జగన్‌ను అంతకుమించి ఓడించారు. అదీ ప్రజానాయకుడు చంద్రబాబునాయుడు ఇమేజ్. ముఖ్యమంత్రిగా నేడు శాసనసభలోకి చంద్రబాబు అడుగు పెట్టటం రాష్ట్రానికి శుభపరిణామమని ప్రజలు విశ్వసిస్తున్నారు.

## అప్పట్లో.. వైఎస్ క్షమాపణ!

గతంలో శాసనసభలో ఆవేశకావేశాలు పెరిగితే, తప్పు చేసిన వారిని స్పీకర్ మందలించే సంప్రదాయం ఉండేది. సభాపతి మాటను గౌరవించి ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులైనా క్షమాపణ చెప్పడానికి సిద్ధపడేవారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉన్న సమయంలో.. విపక్ష నేత చంద్రబాబుతో అసెంబ్లీలో వాగ్వాదం చెలరేగింది. ఆవేశంలో వైఎస్ రాజశేఖరరెడ్డి, చంద్రబాబు తల్లిపట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు నిలదీయంతో.. తప్పు తెలుసుకున్న వైఎస్ అదే సభలో క్షమాపణ చెప్పి తన మర్యాద కాపాడుకున్నారు. వైఎస్ కుమారుడు జగన్ మాత్రం.. చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలను ప్రోత్సహించి తన పరువు తాను తీసుకోవడమే కాదు, అసెంబ్లీ పరువునూ మంటగలిపారు. చంద్రబాబును మానసికంగా నొప్పించడమే కాదు, ఆ విషయాన్ని అసెంబ్లీ మాట్లాడేందుకు ఉపక్రమించినపుడు మైక్‌ను కట్ చేయించి మరీ అవమానించారు. చంద్రబాబు వద్ద మంత్రిగా పనిచేసి.. వైసీపీలో స్పీకరైన తమ్మినేని సైతం జగన్ మెప్పు కోసం బాబు వ్యక్తిత్వాన్ని తక్కువ చేసి పెద్ద పాపమే చేశారు. వైసీపీ చేసిన పాపాలను పెద్ద మనసుతో చంద్రబాబు క్షమించినా.. జనం క్షమించలేదు. అసెంబ్లీలోకి అడుగుపెట్టేందుకే సిగ్గుపడేలా.. కనీసం ప్రతిపక్షహోదా కూడా దక్కకుండా.. భారీ ఓటమితో దారుణంగా పరాభవించారు.

### నేడు, రేపు ఏపీ అసెంబ్లీ సమావేశాలు

అమరావతి: రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు శుక్రవారం ప్రారంభం కానున్నాయి. శనివారం కూడా కొనసాగుతాయి. శుక్రవారం ఉదయం 9:46 నిమిషాలకు శాసనసభ ప్రారంభమవ్వతుంది. కొత్త గా ఎన్నికైన సభ్యులతోప్రొటెం స్పీకర్ బుచ్చయ్య చౌదరి ప్రమాణ స్వీకారం చేయిస్తారు.తొలుత సీఎం చంద్రబాబు,తరువాత డిప్యూటీ పవన్ కల్యాణ్ ప్రమాణ స్వీకారం చేస్తారు.మాజీ సీఎం జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా లేకపోవడంతో సాధారణ సభ్యుడిగానే ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంటుంది. ఆంగ్ల అక్షరాల ప్రాతిపదికన వరుసక్రమంలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం ఉంటుంది. స్థలాభావం కారణంగా ఈ అసెంబ్లీ సమావేశాలకు విజిటింగ్ పాసులు రద్దు చేశారు.

## శంకుస్థాపన చోటు వద్ద ప్రణమిల్లి...

# అమరావతి పర్యటనలో చంద్రబాబు భావోద్వేగం

**ప్రజా రాజధానిని పరిశీలించిన ముఖ్యమంత్రి | అడుగడునా కనిపించిన జగన్‌రెడ్డి విధ్వంసం | నాలుగు గంటల పాటు సాగిన పర్యటన**



అమరావతి, చైతన్యరథం: నాలుగోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా నారా చంద్రబాబు నాయుడు గురువారం రాజధాని అమరావతిలో పర్యటించారు. మొదట జగన్‌రెడ్డి విధ్వంసపు పాలనకు తొలి చిహ్నమైన ఉండవల్లి ప్రజావేదిక నుండి పర్యటన ప్రారంభమైంది. 2019లో జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే మొదటగా చంద్రబాబు నివాసం పక్కన ఉన్న ప్రజా వేదికను కూల్చేశారు. దాదాపు ఎనిమిది కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును వృథా చేశారు. ప్రజా వేదిక విధ్వంసం తర్వాత ఆ ప్రాంతాన్ని చంద్రబాబు గురువారం సందర్శించారు. ఆయన వెంట మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర, కొలికపూడి శ్రీనివాస్, స్థానిక నాయకులు ఉండవల్లి శ్రీదేవితోపాటు సీఆర్‌డీఏ నూతన కమిషనర్ కాటంనేని భాస్కర్, పాత కమిషనర్ వివేక్ యాదవ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అశోక్ సింఘాల్ ఉన్నారు. కూల్చివేసిన ప్రజావేదిక శిథిలాలను పరిశీలించిన చంద్రబాబు పక్కనే ఉన్న అధికారి వివేక్ యాదవ్‌ను కూల్చమని ఎవరు ఉత్తర్వులు ఇచ్చారు అని అడిగారు. తనకు పై అధికారులు నోటి ద్వారా మాత్రమే ఉత్తర్వులిచ్చారని చెప్పారు. కట్టేటప్పుడు నిబంధనల ప్రకారం కట్టారు కదా..కూల్చేటప్పుడు కూడా ఒక ప్రొసీజర్ ఉంటుంది కదా అని అడిగారు. దానికి వివేక్ యాదవ్ నీళ్లు నమిలారు. ఆ తర్వాత అక్కడ నుండి రాజధానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన ఉద్దండరాయునిపాలెంలోని ప్రాంతానికి వెళ్లారు.



### పవిత్ర మట్టికి ప్రణమిల్లిన చంద్రబాబు

ఉద్దండరాయుని పాలెంలో రాష్ట్రంలోని 171 పవిత్ర దేవాలయాల నుండి తీసుకొచ్చిన మట్టి, దేశంలోని 35 పవిత్ర నదుల నుండి తీసుకొచ్చిన నీరు కలిపి ఉంచిన పవిత్ర మట్టి దగ్గరకు రాగానే చంద్రబాబు భావోద్వేగానికి గురయ్యారు. ముందుగా అక్కడ పూజలు చేసి కొబ్బరి కాయ కొట్టారు. ఆ తర్వాత ఆ మట్టికి సాష్టాంగ పడి ప్రణమిల్లారు. దాదాపు ఒక నిమిషం పాటు ఉద్వేగంతో గుండె పవిత్ర మట్టికి నమస్కారం చేస్తూనే ఉండిపోయారు. ఆ తర్వాత అక్కడే ఉన్న యజ్ఞశాలను సందర్శించారు. అప్పటికే అక్కడ యజ్ఞం నిర్వహిస్తున్న మహిళలు చంద్రబాబుకు హారతులు ఇచ్చారు. ఆ తర్వాత అమరావతి మాస్టర్ ప్లాన్ నమూనాను సందర్శించారు. గతంలో అల్లరి మూకలు ఈ మాస్టర్ ప్లాన్ నమూనాను ధ్వంసం చేశారు. సీఆర్‌డీఏ అధికారులు తిరిగి బాగు చేశారు.

### పాడుపడిన భవనాలు... పెరిగిపోయిన తుమ్మ చెట్లు

ఆ తర్వాత చంద్రబాబు నిర్మాణం ఆగిపోయిన భవనాలను సందర్శించారు. ఈ భవనాల్లో చంద్రబాబు కాలంలో నిర్మించినవే తప్ప గత ఐదేళ్లలో అదనంగా ఒక తట్ట మట్టి కూడా వేయలేదు. ఒక ఇటుక కూడా పెట్టలేదు. చంద్రబాబు హయాం నాటికే కొన్ని భవనాలు 50 శాతం, మరికొన్ని 70 శాతం, మరికొన్ని 90 శాతం పూర్తయ్యాయి. అయితే గత ఐదేళ్ల కాలంలో జగన్‌రెడ్డి వీటిని పాడు పెట్టారు. ఎక్కడపడితే అక్కడ తుమ్మ కంప పెరిగిపోయి ఉంది. భవనాలు పాడుపడిపోయి ఉన్నాయి. బూజుపట్టి ఉన్నాయి. కొన్ని భవనాల తలుపులను పగల కొట్టారు. కొన్నింటిలో దొంగిలించుకెళ్లారు. కొన్ని భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా నిలిచాయి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్వార్టర్లు, ఐఏఎస్, జూనియర్ అధికారుల క్వార్టర్లు, కార్యదర్శుల బిల్డింగులు, అసెంబ్లీ, సచివాలయం నిర్మాణం కోసం మొదలు పెట్టిన ఐకానిక్ భవనాల నిర్మాణాలు, జడ్జీల బంగ్లాలు, హైకోర్టు కాంప్లెక్స్ నిర్మాణ ప్రదేశం, ఉద్యోగుల క్వార్టర్లు ఇలా వరుసగా ఒక్కో నిర్మాణం వద్దకు వెళ్లి చంద్రబాబు పరిశీలించారు. అన్ని చోట్ల గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి చేసిన విధ్వంసమే కనిపించింది. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన పర్యటన మధ్యాహ్నం మూడు గంటల వరకు సాగింది.



















చైతన్యరథం

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### గాలి'మాటలు!

[illegible]

## మాటకు మాట



పర్యాటక శాఖ స్థలంలో పర్యాటక భవనాలు నిర్మించడం తప్పా: ఆర్కే రోజా



[illegible]

### రుషికొండపై కన్నేసిన

# అవినీతి అనకొండ!

[illegible]

నీరుకొండ ప్రసాద్

[illegible]

# సవాళ్లను అధిగమించి పోలవరం పూర్తి చేస్తాం: నిమ్మల

**జలవనరుల శాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణ ◆ కాలువల్లో పూడికతీత ఫైలుపై తొలి సంతకం**

అమరావతి: రాష్ట్రానికి జీవనాడి అయిన పోల వరంతో పాటు ఇతర ప్రాజెక్టులను ప్రాధాన్యతగా తీసుకుని పూర్తిచేస్తామని ఏపీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. సచివాలయంలోని నాలుగో బ్లాక్‌లో మంత్రిగా గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కీలకమైన జలవనరుల శాఖ బాధ్యతలు అప్పగించిన సీఎం చంద్రబాబుతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయం, రైతుల విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కాలువల్లో నీరు పారకుండా చేశారని విమర్శించారు. కాలువల్లో పేరుకుపోయిన గుర్రపుడెక్క తొలగింపు, పూడికతీతపై తొలి సంతకం చేసినట్లు వివరించారు. గత ప్రభుత్వం [illegible]



[illegible]

## గుజరాత్ తరహాలో రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం

- రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్యశాఖల మంత్రి టీజీ భరత్ వెల్లడి
- సచివాలయంలో బాధ్యతల స్వీకరణ



అమరావతి: [illegible]

## ఆలయాల పవిత్రతను కాపాడేందుకు సమష్టి కృషి

- దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టీకరణ
- కమిషనరేట్‌లో బాధ్యతల స్వీకరణ
- ధూప, దీప, నైవేద్య పథకం కింద ఇచ్చే మొత్తం రూ.10 వేలకు పెంపు
- ఆలయాల పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక కమిటీ
- బాధ్యతల స్వీకరణ సందర్భంగా ఈ రెండు ఫైళ్లపై సంతకాలు



విజయవాడ: [illegible]



## క్రమశిక్షణతో, సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తిస్తా

**- బాధ్యతలు స్వీకరించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

అమరావతి: [illegible]



# సీఎం నివాసానికి బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు



రాష్ట్రంలో బీజేపీ తరపున గెలిచిన ఎంపీలు, ఎమ్మెల్యేలు గురువారం రాత్రి ఉండవల్లిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి నివాసానికి విచ్చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఇతర ఎంపీలు, ఎమ్మెల్యేలు చంద్రబాబు నాయుడితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా వారిని సీఎం చంద్రబాబు నాయుడు సత్కరించారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావును కూడా చంద్రబాబు సత్కరించారు. అనంతరం నేతలందరికీ చంద్రబాబు నివాసంలో విందు ఏర్పాటు చేశారు.













# రజిని చేసిన దోపిడీ, పాపాలకు మూల్యం చెల్లించక తప్పదు

*- వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ధ్వజమెత్తిన ప్రత్తిపాటి*

చిలకలూరిపేట, చైతన్యరథం: వైసీపీ ప్రభుత్వ హయాంలో చేసిన అక్రమాలు, దోపిడీ, పాపాలకు విడదల రజిని మూల్యం చెల్లించక తప్పదన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. [illegible]



[illegible]

## రహదారి మరమ్మతులకు ప్రజలు సహకరించాలి

*- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్*



శ్రీకాకుళం, చైతన్యరథం: శ్రీకాకుళం-ఆమదాలవలస ప్రధాన రహదారి మరమ్మతు పనులకు ప్రజలు సహకరించాలని ఎమ్మెల్యే గొండు శంకర్ కోరారు. [illegible]

## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేయండి

- చిత్తూరు ప్రభుత్వ బోధనాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్
- నెలరోజుల్లో లోటుపాట్లు సరిదిద్దాలని అపోలో- ప్రభుత్వ ఆస్పత్రి అధికారులకు ఆదేశం
- రోగులతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఆరోగ్య పరిస్థితులు తెలుసుకున్న ఎమ్మెల్యే

చిత్తూరు, చైతన్యరథం: [illegible]



[illegible]

**నెల రోజుల్లో మార్పు కనిపించాలి...**

[illegible]

## మంత్రి కొండపల్లి శ్రీనివాస్ గారికి శుభాకాంక్షలు తెలిపిన కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట, చైతన్యరథం: [illegible]

## కుప్పంలో ఘనంగా నారా భువనేశ్వరి జన్మదిన వేడుకలు



కుప్పం, చైతన్యరథం: [illegible]

## సంపూర్ణ ఆరోగ్యం యోగా సాధనతోనే సాధ్యం

- కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



[illegible]

# సమష్టిగా కలిసి ముందుకెళ్దాం

- అభివృద్ధి దిశగా పరుగులు పెడదాం
- నియోజకవర్గాన్ని అభివృద్ధికి రోల్ మోడల్‌గా నిలుపుదాం
- రెవెన్యూ డే వేడుకల్లో ఎమ్మెల్యే వల్లి కుమార్ రాజా



[illegible]

## చదివించి, ఉద్యోగాలు ఇచ్చిన ఘనత చంద్రబాబునాయుడిదే

- విద్యార్థులకు పుస్తకాల పంపిణీలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్



[illegible]


## జగ్గంపేటలో డ్రైనేజీలు పూడికతీత పనులు ప్రారంభించిన జ్యోతుల నవీన్



[illegible]

## ప్రజలను మోసం చేసినందుకే 11 సీట్లు ఇచ్చారు

- గుండుబోగుల పెద్దకాపు, గుబ్బల శ్రీనివాస్



[illegible]

## మంత్రి నిమ్మల రామానాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య



[illegible]

# పొగాకు రైతులకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- 27 వ నెంబర్ వేలంకేంద్రంలో కొనుగోళ్ళు పరిశీలించిన ఎమ్మెల్యే
- రైతు సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని హామీ
- ధరల విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని కంపెనీ ప్రతినిధులకు సూచన



కందుకూరు (చైతన్యరథం): [illegible]

## తెలుగు జర్నలిజానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకొచ్చిన వ్యక్తి రామోజీరావు

- పత్రికా రంగంలో మహోన్నత మార్పులు తీసుకువచ్చిన ఘనత ఆయనదే
- అక్షర యోధుడు రామోజీరావుకు దేవినేని ఉమామహేశ్వరరావు నివాళి



ఎన్టీఆర్ జిల్లా (చైతన్యరథం): [illegible]

## ఘనంగా నారా భువనేశ్వరి పుట్టిన రోజు వేడుకలు

- కాకాని నగర్ కార్యాలయంలో టీడీపీ శ్రేణుల సంబరాలు...
- పాల్గొన్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): [illegible]

## వైసీపీ పాలనలో సాగునీటి ప్రాజెక్టుల అస్తవ్యస్తం

- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

శ్రీశైలం (చైతన్యరథం): [illegible]



## ఈవీఎంలపై ఆరోపణలు చేయడం తగదు

- ఓటమిని ఒప్పుకోలేక ఈవీఎంలపై నిందలా?
- వైసీపీ గెలిస్తే ఒకలా... టీడీపీ గెలిస్తే మరోలా మాట్లాడటం సరికాదు
- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): [illegible]

## వ్యవస్థల్లో చొరబడ్డ వైసీపీ వేర్లన్నింటినీ కత్తిరించాలి

- రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని కలిసిన జీవీ ఆంజనేయులు



అమరావతి (చైతన్యరథం): [illegible]